# ప్రేమమూర్తి

రచన:
శ్రీ డి. శ్రీదరాచార్య

రంగరాజు చేత చావు దెబ్బలుతిని మృత్యుముఖంలో నున్న సుబ్బరాజుకి-తన వెనకటి చేష్టలు-అవినీతి -వ్యవహారాలు స్ఫురించాయి. ఇంకెంతో సేపు బ్రతకలేనని తెలుసుకున్నాడు. భయంతో ముఖం వ్రేలాడ వేసుకుని ముందుదారి ఏమిటాని తనలో తాను కుములుతూ పశ్చాత్తపిస్తూన్న రంగరాజుని చూచాడు. అతని పరితాపం సుబ్బరాజుని కలచివేసింది. 'రంగా! నా మరణంవల్ల నీకు కలగబోయే శిక్షకై నీ వెంతబాధితుడవై పోతు న్నావో, నేను తెలుసుకొన్నాను. నేను నీచేత నా పాపాల్ని క్షాళితంచేసుకుని నిశ్చింతతుడనౌతున్నాను. కాని, బ్రతికివుండి మనశ్శాంతిలేక అడుగడుగునా చచ్చి పోతూ-బ్రతకలేక బ్రతుకుతూ ముందు ఫలితం ఎలాగా అని భీభత్సంగా అది నీముందు విలయతాండవం చేస్తూంటే-నీ ఫలితంలో నీవు కాముకోబోయేది ఏమీ లేదని నాకు తెలుసు. చిట్టిపుట్టింది. నీకోసం. తన సర్వ స్వాన్ని నీ పాదార్పితంజేసి నీ గుండెలపై హాయి పొంద డంకోసం ఎదురుచూస్తోందామె. నీవు నీమనస్సుని ఆమె ముందుంచావు. నీ మెదలోని కోరకలు తెలిపి మరింత ఆమెకు ప్రేమ పాత్రుడివయ్యావు. రాబోయె శుభఘ డియకోసరం మీరిద్దరూ ఎదురుచూస్తున్నారు.

కాని, చావబోతూన్న నాకు నిజాన్నే నీ ముందుం చాలనె బుద్ధి ఎందుకో కలుగుతుంది. మంచిదను-లేదా చెడ్డదను-ఫర్వాలేదు. నేనూ, నీలా వ్యక్తిత్వం వున్న వ్యక్తినే నీలాగే నాకూ ప్రేమించాలనీ ఆ ప్రేమను నేనూ పొందాలనీ-నాస్వాయత్తంలో వుంచుకుని ఆనం దించాలనే కోరిక కల్గియుండటం అసహజం ఏమీ కాదని నీకు తెలుసు. నేను నీలా నిండైన మనస్సులో వుండలేక నా దుర్బలతాని చిట్టిముందు విప్పి చూపాను. ఆమెకు నాలోని ప్రేమతో అవసరంలేదు. నీ ప్రేమలో తల్లీనురాలై వుంది గనుక నన్నూ నాప్రేమను గడ్డిపర కలా భావించింది. ఆ కారణంగా నాలోని పురుషత్వం దెబ్బతింది. పురుషత్వం దెబ్బతింటే దానివలన పుట్టుక వచ్చేదేమిటి? బలాత్కారం. అదే ఆమె యందుపయోగిం చాను. ఫలితం? యింకా ఆమెలో ఏ కాస్తైనా నాయందున్న గౌరవాభిమానాలు తుడిచిపెట్టుక [illegible] ఆమెకు నేను నీచుడిని, అవినీతి పరుడిని ద్రోహిని అయ్యాను. పైగా పూర్వపు వైష మ్యాలుకూడా మన మనస్సుల్లో రాపాడుతున్నాయి గనుక-సుముఖానికి మనస్సులు మళ్ళించలేక - అవస్థ పాలయ్యాం నేనేమి అజ్ఞానుడని కాను - విద్యాహీ మన్ని కాను-అనా కారిని అంతకన్నా నీతోను కాగ హితత్వం-నీలాలింపు-నీ సరసంపు సంభాషణ, నీప్రేమా దరణని చూరగొన్న చిట్టి. ప్రపంచంలో ఏ పురుషుడూ నీ ముందు బలాదూర్ అనే మనో నిశ్చయానికి వచ్చేలా చేశావు.

నీలాగ నాకు ప్రేమపాఠాలు వల్లించటానికిగాని సన్నిహి అత్యంగా మెదలడానికిగాని మా యిద్దరిమధ్య సయోధ్యలేదు. గనుక నే నీకన్న ఎన్నోరెట్లు అధికుడనై కూడా చిట్టిని ఆకర్శించలేకపోయాను. నా విషయమై నీకు తెలిసింది నన్ను అసహ్యించుకోవటానికి పీఠైందిగా వుండి వుంటుంది. నేను కేవలం చిట్టిముందు మా షిలా వుండనన్నది నిజమే కాని అన్నిచోట్లా ఈల ప్రవర్తించలేను.

నా మనోమందిరంలో చిట్టికి అధిక స్థానమిచ్చి ప్రేమించి పూజించుకున్నాను. చిట్టి నీదగ్గరికంటే నా గ్గర ఎంతో సుఖాన్ని పొంది ఆనందిస్తుందంటే అతి యోక్తికాదు. చిట్టిలో ఎదో బలీయమైన ఆకర్ష వుంది. నడవడికి-విధేయత - స్నేహార్ద్ర-దయార్ద్రతా ఆ వ్యగ్రాలతో చేర్చి-పొంగులు వారే పాలతెలి నురు వన్నె చిన్నెల తమ కాంతిలో అత్యంతా కర్షితం నామనస్సు నాకర్షించింది. ఆమెను చూస్తే నే నేనుగా వుండలేను.

రాజా! చిట్టి ప్రేమించిందా లేదా, అన్న ప్ర యంలో నే నెన్నడూ ఆలోచించలేదు. సదా ఆ ముందు నాప్రేమను వ్యక్తంచేస్తూనే వచ్చాను. ప్రా చాను-ప్రాధేయపడ్డాను. ఈ రకంగానైనా మనకి కాల ఐక్యత సాధించి-గ్రామ ప్రజలలో ఆదర్శవం మాదామని విన్నవించాను. కాని ఆ మెలివి విన్పించు లేదు. నన్నూ నాప్రేమని ఈసడించింది. ఇలా ఎ పార్లు-ఎన్నో రీతులా-ఆమెను నాదాన్నిగా చేసు దానికి శాయశక్తులా కృషిచేశాను, నా ప్రయత్నా కొరగాకుండా పోయాయి. ఆమె నాదిగా అయివు ఎలాపూజించే వాడినో-ఎలా నా ప్రేమను వ్యక్తం చాడనో!! అ...హ్హా.....!!!

క్షణంసేపు నిశ్శబ్దం!! రంగరాజు ఆశ్చర్యంతో సుబ్బరాజు చెప్పేదాన్ని వింటున్నాడు...అతని బాధత నదిగా భావించి గిలగిల్లాడి పోతున్నాడు......రంగరాజువాలకాన్ని చూసి...సుబ్బరాజు' రాజూ! నీవు బాధపడకు! నే చెప్పేది పూర్తిగా విను!

రంగారు బంగారు పల్తారు కట్టులా వెలిగిపోయె చిట్టిని చూస్తూంటే నా హృదయం విస్ఫారిత మవుతుంది. ఆమె నడుస్తూంటే నాగుండెలపై నడుస్తున్నట్లే, ఆమె గమనంలో నవవికసిత కుసుమ సమూహములు పథంపై మెదజల్లి-ఆ మెత్తకోమలపు పాదయుగళికి నాగుండెల్లోని ఎముకలు గ్రుచ్చుకోకుండా వుండాలనీ ఊహా కల్పనచేసేవాడిని. ఆమె ఓరచూపులో వెల్లివిరసే చకాకాంతులు-నాలోని ప్రేమని చేగృతంచేసి తమస్సునుండి ఉషస్సులో పయనించేందుకు రహదారులయ్యేవి. ఆమె స్వరంనుంచి వెలువడే మధుర మంజుల ముగ్ధమోహన వాక్స్రవంతి సోనజల్లులో తడిసివచ్చి కర్ణానందం కల్గించేవి. అందుకే ఆమె ముందు 'మంచులా' కరిగిపోయే వాడిని. ఏమనుకుంటే ఏమి???-నాపై ఆమె కెంత అసహ్యంవున్నా-ఆమె నాహృదయరాణి-'ప్రేమ' ఒకరి యిష్టా యిష్టాలపై ఆధారపడి జన్మించదు. కాని, దాన్ని ఎదుటివారి మనోభిప్రాయం తెలియకుండా వ్యక్తంచేయడం-దుందుడుకుగా ఎదుటివారి నెత్తిపై రుద్దడం-మాత్రం అన్యాయం...అదే నేను చేశాను......రా...జూ...!!

రా...జూ...!! అన్యాయంగా నన్ను చంపానే అని బాధపడుతున్నావా? రాజూ! అదిగో...అదే...అదే...నీలోని విశేషం. ఎంతటి శత్రువునైనా హృదయపూర్వకంగా ప్రేమించే అత్యంగది...నాలో లేని నిండైన ప్రేమ నీలో పొంగిపొర్లుతుంటూంది. చిట్టి నిన్ను ప్రేమించడంలో అర్థం లేదనుకున్నాను యింతకుముందు. కాదు...రాజూ!! అదెంతమాత్రం అసంగతం కాదు...ఆమె అన్ని రకాల ఆలోచించే...అనువైన


# ది వైశ్య బ్యాంక్ లిమిటెడ్

రిజిస్టర్డు ఆఫీసు: అవెన్యూ రోడ్డు, బెంగుళూరు-2

ఫిక్సెడ్ డిపాజిట్ల మీద హెచ్చు రేట్ల వడ్డీ ఇస్తున్నది.

| | | |
|---|---|---|
| 91 రోజులు. ఆపైన 6 నెలలలోపు | డిపాజిట్లమీద సాలుకు | $5\frac{1}{2}\%$ |
| 6 నెలలు. ఆపైన 12 నెలలలోపు | డిపాజిట్లమీద సాలుకు | 6% |
| 12 నెలలు. ఆపైన 24 నెలలలోపు | డిపాజిట్లమీద సాలుకు | $6\frac{1}{4}\%$ |
| 24 నెలలు. ఆపైన 48 నెలలలోపు | డిపాజిట్లమీద సాలుకు | $6\frac{1}{2}\%$ |
| 48 నెలలు. ఆపైన 60 నెలలలోపు | డిపాజిట్లమీద సాలుకు | $6\frac{3}{4}\%$ |
| 60 నెలలు. ఆపైన 90 నెలలలోపు | డిపాజిట్లమీద సాలుకు | $7\frac{1}{4}\%$ |
| 90 నెలలు. ఆపైన డిపాజిట్లమీద | సాలుకు | $7\frac{1}{2}\%$ |

ధర్మసంస్థలు, విద్యాసంస్థలు, మతసంస్థలు, అసోసియేషన్లు, క్లబ్బులు మొదలైన లాభములు గడించని సంస్థల డిపాజిట్లమీద **1/4%** అదనముగ ఇవ్వబడును.

వివరములకు మా ఏ బ్రాంచిలలోనైనా సంప్రతించండి,

మద్రాసు బ్రాంచి :- 298-270, ఎన్. ఎస్. సి. బి. రోడు.

వాణ్ణే తన భాగస్వామిగా ఎన్నుకుంది శ్రేష్ఠ శ్రేష్ఠ తల్లి చక్కగా గుర్తెరిగిన చతుర!! ఆమె ఎంపికను అభినందిస్తున్నాను. రాజా......అభినందిస్తున్నాను. ఆమెపై జరిపిన అత్యాచారమంతా ఆమె నాదికా వలనే కోరికతోనే తప్ప - ఆమెను. ఆమె శీలాన్ని భోగంచేసి...జీవితాన్ని నాశనం చెయ్యాలని మాత్రం కాదు. ఈ నిజం ఆమెకు తెలియదంకోసం నీకిది చెప్పాల్సి వచ్చింది...ఓ కాగితం తీసుకో...టార్చి వెలిగించు...నాముందుకు తే...రాజా...! తే...

సుబ్బరాజు ఎందుకలా కోరుతున్నాడో రంగరాజుకు తెలియలేదు. వెంటనే 'కూలీలపట్టి' పుస్తకంనుంచి ఓ కాగితం చించియిచ్చాడు. టార్చివెలుగులో సుబ్బరాజు అధిక ప్రయాసతో నాలుగుపంక్తులు ఏవో వ్రాసి రంగరాజుకు యిచ్చాడు. మళ్ళీ సుబ్బరాజుతో...'రంగా! నీ భవిష్యత్తు నా ఆరాధ్యమూర్తి ముందు ఉజ్వలంగా ఉండటంకోసం నీ కేలాంటి భయంలేకుండా స్వయాన వ్రాసియిచ్చాను. వుంచు. దీన్ని చూపితే నీకొచ్చే భయమేది వుండదు. నీవూ నశించిపోతే...నా ఆరాధదైవం.. కోక ఆ ప్రియె...ఆమె జీవితం నరకమైపోతుంది. అది నేను సహించలేను. ఆమె జీవితం నందనవనమై అందులో మరందమాధుర్యం నిండాలి. ఆమె దరహాసం వసంత ఋతువులో శోభా రాగిలా శోభిస్తూతన్మయత్వంతో పరవశించాలి. నా ధ్యేయం...ఉద్దేశ్యం...అనే... రంగా...అనే...అదే...' ప్రయాస పెనవేసుకోగా చెప్పటం ముగించాడు సుబ్బరాజు.

'సుబ్బులూ...' నే నెంత ఘోరపాపినిరా?? అమృత హృదయుడవైన నిన్ను అన్యాయంగా, బలిచేశాను. చచ్చిపోతూ నీ మంచినే వెలిబుచ్చుతూనన్నే అధికుడుగా చెబుతున్నావంటే, నీవెంత మహత్తర వ్యక్తివో, ఇప్పుడే తిలకించుకొంటున్నారా? అయ్యో...!పైగా చికంగా మానవత్వం మంచి, నాకు కాబోయే భాగస్వామినికోసం నిన్ను ఆహుతిగా తీసుకున్న నేను ఎంత నీచున్ని...రాజా! సుబ్బరాజా!! నీవు చావకూడదు... చావకూడదు...నీవు బ్రతికితీరాలి... ఏ సౌఖ్యమూ నందకుండా...నీ విలా అర్ధాంతరంగా మరణించడం... అన్యాయం...రాజా! అన్యాయం. ఆ అన్యాయాన్ని నేను ఆచరించి రాక్షసుడి నయ్యానురా. ఈ నా శరీరం లోని రక్తంతో, నిన్ను బ్రతికించుకుంటాను... అయ్యో...కళ్ళు మూస్తున్నావా??? నన్ను క్షమిస్తూ చిట్టి సౌభాగ్యానికి ఆత్మార్పితం అవుతున్నావా?? నీపై నిండైన ఆశాలు నింపుకుని నీ భావి భాగ్యోదయాభివృద్ధిని కళ్ళారా చూడాలని ఆశతో ఎదురుచూచే, మీ నాన్నకు





చిరకాల అనుభవస్తులైన పనివారలచే మేము అత్యాకర్షణీయమైన జంకాణాలు మరియు బెడ్‌షీట్లను తయారుచేస్తున్నాము.

ఆర్డరు ఇచ్చిన వెంటనే సరకుపంపగలము (ఉత్తర ప్రత్యుత్తరాలు ఇంగ్లీషులోనే)

: వివరములకు :

ఎ. కె. ఎన్. టెక్స్‌టైల్స్
భవాని (వయా ఈరోడు)

LCT అధిక సాగుబడికి
వ్యవసాయ యంత్రపరికరములు



ఎల్ సీటీ ఇండస్ట్రీస్ సింగనల్లూరు పోస్టు
పోస్టు బాక్సు నెం. 884 కోయంబత్తూరు-5.

*

మా ఇతర క్రొత్త
తయారింపులు.

*

ఎల్ సిటి సెంట్రిఫ్యూగల్ పంపులు
మరియు
మోటారులు:

*

* ఎల్ సిటి గ్రెన్ త్రేషర్.
* ఎల్ సిటి రైస్ హల్లర్.
* ఎల్ సిటి కోర్ డ్రిల్స్.

*

చేయరాని ఘోర అపచారం చేశాను. ఆయన కడుపులో చిచ్చుపెట్టాను. ద్రోహిని...'పాపిని...!! అధమా అధీయుణ్ణి!! కాదు...నీవు వ్రాసియిచ్చిన ఈ చీటితో నేను నా ప్రాణరక్షణ చేసుకోవచ్చు. కాని. నీ అనంతమైన ప్రేమప్రవాహంతో నాకు...నాకు... ఆ జన్మాంతం కుమిలిపోయే శిక్ష వేశావు. నీ ఆశ...నీ కోరిక నేను తీర్చగలను. చిట్టి నీసాన్నిధ్యంలో వుంటుంది, రాజా! నా భర్తో సాకీసుకని అయినా బ్రతుకు...ఇంతటి ప్రగాఢప్రేమ చిట్టిపైనా ఎప్పుడూ లేదు...ఆమె నిన్ను కనుక్కో లేకపోయింది...రాజా! నీ వెలా బ్రతగ్గలవో నాకంతా అయోమయంగా వుంది...!' రంగరాజు సుబ్బరాజు పైబడి గోడు గోడు మంటున్నాడు. రక్తంలో తడిసిన చేతితో సుబ్బరాజు, రంగరాజు వీపుని నిమురుతూ.

'ఛా...ఛా...రాజా! ఏమిటిది చిన్నా పిల్లాడిలాగా. నాకు స్వార్థం వుండింది నిజమే. అయితే యిప్పుడది నాలో లేదు! చిట్టి నీవనటం న్యాయం. నాదికావటమన్యాయమే. అన్యాయాన్ని వ్యాప్తిచేయడం కాదు మనం చేయాల్సింది. న్యాయాన్ని విస్తరింప చేయాలి. అదే ధర్మమవుతుంది. నాకోసం ప్రేమ మూర్తియైన నీవు-నీ భాగస్వామినిని అర్పితం చెయ్యటానికూడా సిద్ధమయ్యావంటే, నీలో వెల్లివిరిసే ఔదార్యతా పవిత్రతని చాటుతోంది. విజ్ఞానపు గర్వంతో అజ్ఞానాన్ని నాలో పెల్లించుకున్న ద్రోహిని నేను. చిట్టి నన్ను నీచంగా భావించింది. ఆమెలో ఏర్పడ్డ ఆ నీచభావం పోగొట్టగల్గితే నాకదే పదివేలు. చెప్పు రాజా! అలా చేయగలవా?...' భయానకమైన నరక యాతన అనుభవిస్తూనే తాను నిర్వహించవల్సిన పాత్రను పరిపూర్తి చేయడానికోసం-సుబ్బరాజు ఎంతో ప్రయాసపడుతూనే చెబుతున్నాడు.

'సుబ్బ...రాజా! అబ్బా!! ఎంతటి భీకరమైన దారుణం యిది. నీవు...నీవు...

తలా...నీ హృదయ సీమలో నిలుపుకున్నావా?? నేనంత అదృష్టశాలినా?? నాలో ఏముందని ఇంతటి వ్యామోహితుడవైనావు? నాలో యింతగా ప్రేమించగలిగేటంత యిదిగా ఏముందో తెలియటంలేదు. నీ హృదయంలో నన్నో దేవతగా నిలుపుకోగలిగావంటే నిజంగా నేనెంతో గర్విస్తున్నాను. ఇప్పుడు నీవుచెప్పిందంతా విన్నాను...రాజా! ఆరాధనకు నిలయమైన ఆలయం లాంటిది నీ మనస్సు అనేది యిప్పుడే గ్రహించాను. నీలో నాకు అంత ఉన్నతమైన స్థానంయిచ్చి నిల్పుకున్నావని - మృత్యుముఖంలో వుంటూ చెబుతూన్న నీమాటలు_నా హృదయ రంగాన్ని భేదించి - నీపై ఎనలేని వాత్సల్యానికి కారకురాలిగా చేస్తోంది. నీ విశాలహృదయం. నీ పవిత్రప్రేమ - ఉన్నతమైన - మహోదాత్తమైన_శక్తివంతమైన నీ మనసులోని భావాలు_ రాజా! ఎన్ని జన్మలెత్తినా మరచిపోకుండా జేస్తున్నావ్. ఇదుగో! ఈచిట్టి నీముందు...నీదగ్గరగా ఉంది వుంది...నీవు ఏం చేయాలనుకున్నావో అది చేయి. రాజా! నీవు రంగరాజు చెప్పినట్లు చావకూడదు_బ్రతికి తిరాలి_నీకోసరం కాదు, మాకోసం బ్రతకాలి...నన్నర్థం చేసుకో...ఈబాధ భరించలేను...రాజా! ఊఁ! అను' చిట్టి తన ఆ వేదనని వెలిగక్కుతూ పరితపించసాగింది.

మృత్యుముఖంలోనున్న సుబ్బరాజు చిట్టి చెప్పినది విని. ఆశ్చర్యపోతూ 'చి...ట్టీ! చాలు...చిట్టి...బాను. నా జన్మధన్యమయింది. ఇక నేను నిశ్చింతగా చావగల్ను. నాకు చావంటే యిప్పుడు ఏ భయంలేదు. నీ హృదయాన్ని చలింపజేసిన నా జన్మ...ఎంత ధన్యమయిందో?...అనుకొంటే పరవశించిపోతున్నాను. నా హృదయాన్ని యిప్పటికైనా అర్థం చేసుకున్నావు. నా కంతేచాలు...నీ వనుమతిస్తే ఓ కోరిక కోరాలనుంది. ఒప్పుకుంటావా చిట్టీ?' ఆశాతృషిత నేత్రాలతో ఆమెవైపు చూచాడు సుబ్బరాజు.

'చెప్పు. రా...జా! చెప్పు. నీకోరిక ఏదైనా కాని... అది...వినకూడనిదైనా కాని...నీ ఆత్మతృప్తికోసరం నా సర్వస్వాన్ని అర్పిస్తాను...చెప్పు...రాజా! ఏమిటీ నీకోరిక?' 'ఆతృతతో' అడిగింది.

సుబ్బరాజు బరువుగా కళ్ళు రంగరాజు కేసి త్రిప్పాడు. రంగరాజు సుబ్బరాజు అభిప్రాయాన్ని గ్రహించి 'సుబ్బులూ! చిట్టి చెప్పటం అనేది ఆమెకుగా ఆమె మనో వాంఛితం రీత్యా జరుగుతూండేది. గనుక ఇందులో నా అంగీకారా నంగీకారాలతో పనిలేదు. అయినా నీ తృప్తి తీర్చటంకోసం నాకూ యిష్టమే చిట్టి నీవు కోరే కోరిక తీర్చడం. నీ కోరికని ఆమె తీర్చగల మనస్తత్వం కల్గియుండటం నేను హర్షిస్తున్నాను.' దృఢంగా చెప్పాడు.

'చిట్టి...!! నా కో...రి...క...నా...కో...' చెప్పలేకపోతున్నాడు సుబ్బరాజు ప్రయాసమధ్య నలుగుతూన్న కారణాన.

చిట్టిలో రంగరాజులో అతని కోరిక వినాలనే ఉత్సుకత ఎక్కువైంది.

'చెప్పురాజా! చెప్పు' అతనిముఖంవద్దకి తనముఖాన్ని చేరుస్తూ అంది చిట్టి.

సుబ్బరాజు ఆమె బుగ్గలపై చేతులుంచాడు. ఆమె వాటిని పట్టుకొని అట్టే చెక్కిళ్ళపై వుంచుకుంది.

'చిట్టీ...!ఒక్క...ము...ము...ము...' సంకేతించాడు.

ఆమె సుబ్బరాజు అభిప్రాయాన్ని గ్రహించింది. అతని చెంపలపై నుదుటిపై గాఢంగా చుంబించింది.

GLOBE TEX
T.M.C
నాణ్యమునకు ప్రసిద్ధిచెందినది.
మీరు బట్టలను ఖరీదు చేయునప్పుడు వాటిమీద ''గ్లోబ్ టెక్స్'' మార్కు గమనించ ప్రార్థన.
టెక్స్టైల్ మిల్స్ కార్పొరేషన్
పి. బి. నెం 125. పోస్ట్ : : ఈరోడ్డు (S. I.)

'శ్రీ బాలసుబ్రమణ్యం'

= పంపులు - మోటార్లు =

శ్రేష్ఠమైన లోహాలతో, పనితనంలో అనుభవంగల నిపుణులచే తయారుచేస్తున్నాము.

: విశేషాంశాలు :

* స్వల్ప విద్యుచ్ఛక్తితో అధికంగా మంచి నీళ్ళు.
* ఎక్కువకాలం మన్నికకు నమ్మకమైనవి.
* నిశ్శబ్దంగా పరుగు.
* శ్రేష్టమైన తయారి.
* ఖర్చులో తక్కువ.



తయారుచేయువారు :—

బాలసుబ్రమణ్యా ఫౌండరీ

పటేల్ రోడ్ (Phone No 24313) కోయంబత్తూరు.

ఆంధ్రప్రదేశ్ ఏజెంట్లు :—

అసోసియేటెడ్ ట్రేడర్స్ (దక్కన్) నెం:- 8570/2 రాష్ట్రపతి రోడ్.

సికింద్రాబాద్ (ఎ. పి.)

పరవశించిన సుబ్బరాజు ఆమె నునుకపోలంపై అతి ప్రయాసతో ముద్దుపెట్టుతూ,

'చిట్టీ! నా కంఠం ఉల్లసితంగా వుంది. నా చెల్లెలి చిక్కటిముద్దాదే సౌభాగ్యాన్ని అందించావు. నాకంతే చాలు.'

'రా...జూ! ఏమిటీ...ఏకంటున్నది?' ఆశ్చర్యంగా అంది చిట్టి.

'అవునమ్మా! నీవు నా చెల్లాయివి. ఎంతవిశాల హృదయప్రకారపోతే, ఏ అంతరాత్మను చంపుకుని నేనేమి కొరతనో తెలీకుండా దాన్ని తీర్చటానికి ఆ యత్తు రాలవయ్యావంటే,...నీమూర్తి మత్యం నాకు కను విప్పునుకల్గించి నాసోదరిగా భావించేట్లు చేసింది... ఆ భావం నాలో ఎప్పుడైతే కల్గిందో...అప్పుడే నిన్ను ముద్దుపెట్టుకోటానికి సాహసించాను. ఈ ముద్దును నీ సోదరుడి ముద్దుగా గుర్తుంచుకో...ఇంకో కోరిక ఏ ముంటే...రంగడిది మా నాన్నకి దత్తాతకివ్వు. నేను లేని లోటు రంగడుతీర్చగలడు ఈలాగైనా మన కుటుంబాలు ఏకం కాగలవు దీనితో నా మనస్సు మరింత సంతోషిస్తుంది.

'ఏమ్మా! ఒప్పుకోవూ?' అర్థిస్తూ అన్నాడు.

'అ...న్న...య్యా!' ఏ మాట్లాడాలో తెలీకుంది. ఇంతకూ నీవు బ్రతకాలి...రాజూ! 'అంది రుద్ధమైన కంఠంతో. రంగరాజువైపు తల్లి 'బాబా! రాజును ఎత్తుకో. ఆసుపత్రికి తీసికెళదాం.' అంటూ రంగరాజుని తొందరచేయసాగింది. రంగరాజు లేచాడు. వారిని, వారిస్తూ సుబ్బరాజు' చి...ట్టీ! రాజూ!! వ్యర్థంగా ప్రయాసపడకండి. నాతుది. క్షణాలా...సమీపించాయి. నేను కోరింది తీర్చగలమని హామీయివ్వండి చాలు. దాంతో నామనస్సు తృప్తిచెందుతుంది.' అంటూ అతని చెప్పటం పూర్తికాకముందే...అతని తండ్రి అక్కడికి అదరా బాదరావచ్చి. 'బాబూ!' అంటూ అతని సుబ్బరాజుపై పడి ఏడ్వసాగాను సుబ్బరాజు తండ్రిని సమాధానపరచడానికి ఎంతో క...

విషయాన్ని విపులీకరించి' నాన్నా! నా మరణసమయంలో మీరంతా నా కోర్కెను మన్నించడమే నాకు కావల్సింది. నా కోరికకు విరుద్ధంగా ఏంజరిగినా నే నొప్పుకోను. రంగడిని దత్తుతీసుకోనండి. వాడుగుణవంతుడు. మన రెండు కుటుంబాలు పొరపొచ్చాలు లేకుండా ఏకమై సుఖిస్తే నే నెంతో సంతోషంతో కండ్లుమూయగలను. చెప్పు నాన్నా! చెప్పు...ఏమంటావు?' అడిగాడు తండ్రివైపు ఆదుర్దా చూస్తు.

'బాబో! యింతకాలం నీకోర్కెను ఏదీ కాదన్నాను. నీ ఆత్మకు తృప్తికలిగిస్తాను. రంగా! ఈ మృత్యుముఖాన వున్న కుమారుని సాక్షిగా నీవు నా దత్తపుత్రునివి-నీవే నాకు దిక్కు' అంటూ వచ్చే కన్నీటిని రెప్పల చాటున బిగబట్టి గాఢంగా కుమారుని ఒకవేపు రంగడిని ఒకవేపు గుండెలకత్తుకొన్నాడు.

అప్పుడే అక్కడికివచ్చి అదంతా చూస్తున్న చిట్టి తండ్రి ఆశ్చర్యంతో......దుఃఖంతో.....సుబ్బరాజు తండ్రిని గాఢంగా కౌగలించుకొన్నాడు.

అదంతా చూస్తున్న సుబ్బరాజు కనులలో ఆనంద బాష్పతరంగాలు వెల్లువలా ప్రవహించాయి.

జైహింద్





♦ తక్కువ ధర
♦ చిరకాలమన్నిక
♦ చక్కని అల్లిక

*

ఇవే ఎవరెడీ

బనియన్ల

విశిష్టత

ఎవరెడీ నిట్టింగ్ కంపెని
బి. ఎస్. సుందరం రోడు
తిరుపూరు


# ఆదర్శమూర్తి

* రచన: శ్రీ వై. కె. మూర్తి *

కమలకు కల్యాణమై నాలుగోనాటికే భర్త చనిపోవడంవల్ల ఆశించిన తీయనిఘడియలు, అనుభవించబోయే అమరసౌఖ్యము అన్నీ తృటిలో కలలుగా మారినాయి. మధువును గ్రోలబోయే మధుపం నోటిలో మన్నుపడింది. కమల భవిష్యత్తు అంతా చీకటిగా మారిపోయింది. చివరకు ఆమెకు మిగిలింది గంపెడు దుఃఖం, కడివెడు కన్నీళ్ళూ-ఆనాటినుంచే కమల జీవితం అంధకారంలో అడుగుపెట్టింది. క్షణక్షణానికీ కన్నీళ్ళతో కుమిలిపోయేది. బ్రతికినన్నాళ్ళూ యిలా కన్నీటి సౌఖ్యమేనా అని బాధపడేది. కొంతకాలానికి కమల మనసున రాయిచేసుకొని తండ్రి సలహామీద ఉద్యోగంలో ప్రవేశించింది. చదువుకున్నందుకు కమలకు లాభమే అయింది. కమల ఆఫీసులో పని చేస్తున్నా ఎవరితోనూ మాట్లాడదు. ఆమె ముఖంలో విచారం ప్రస్ఫుటంగా కనిపిస్తోంది. నవ్వుతూ ఎవరితోను మాట్లాడి ఎరుగదు. కొందరు ఆమెకు గర్వం అన్నారు. ఎవరేమి అన్నా ఏమిలక్ష్యపెట్టేది కాదు. ఆమె ఆఫీసులోనే పనిచేస్తున్న ఆనంద్ కు మాత్రం కమల ప్రవర్తనకు బలమైనకారణం ఒకటి వుండి వుంటుందనుకున్నాడు. ఎందుకు ఎప్పుడూ అలా విచారంగా వుంటుందో తెలుసుకోవలెనని ఎంత ప్రయత్నించినా ఫలితం కనిపించలేదు. ఆమెనే అడిగి తెలుసుకోవాలనుకున్నాడు. ఓ రోజు సాయంత్రం ఆనంద్ ఏదో ఆలోచిస్తూ పార్కులో

(తరువాయి 88వ పేజీలో)